ఆకాశవాణి కేంద్రం హైదరాబాద్,

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05.09.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. సింగపూర్ ఒక భాగస్వామ్య దేశంగానే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. హర్యానా శాసనసభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు నోటిఫికేషన్ జారీ చేసింది.
3. ప్రపంచ కృత్రిమ మేధో సదస్సు హైదరాబాద్ లోని HICCలో ప్రారంభం అయింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కృత్రిమ మేధా రోడ్ మ్యాప్ ను విడుదల చేసింది.
4. పారాలింపిక్స్ వీలువిద్య స్వర్ణ పతక విజేత హర్విందర్ సింగ్ ఈరోజు మిక్స్డ్ టీమ్ రికర్వ్ ఓపెన్ ఈవెంట్ లో మరో స్వర్ణ పతకం కోసం పోటీ పడుతారు.

**PM- BRUNEI SINGAPORE VISIT WITH :** సింగపూర్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆతిథ్య దేశ ప్రధాని లారెన్స్ వాంగ్ తో ప్రతినిధి స్థాయి చర్చలు జరిపారు. భారత్- సింగపూర్ వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై సమీక్షించారు. సింగపూర్ ఒక భాగస్వామ్య దేశంగానే కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలించిదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్ లో కూడా సింగపూర్ లాంటి ప్రాంతాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఈ దిశగా రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని ప్రధానమంత్రి తెలిపారు. రెండు దేశాల మధ్య మంత్రుల రౌండ్ టేబుల్ ఏర్పాటు కావటం ఒక గొప్ప ముందడుగా అభివర్ణించారు. నైపుణ్యాలు, డిజిటలైజేషన్, మొబిలీటి, ఆధునాతన తయారీ, సెమీకండక్టర్లు, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సహకారం దిశగా ఈ రౌండ్ టేబుల్ దోహదపడుతుందన్నారు. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణదీప్ జైశ్వాల్ సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్టులో.. ఇరువురు ప్రధానమంత్రులు ఈరోజు సింగపూర్ లో ఫలవంతమైన చర్చలు జరిపారని, భారత్- సింగపూర్ భాగస్వామ్యాన్ని సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకెళ్లడానికి ఇరు దేశాలు అంగీకరించాయని తెలిపారు. ద్వైపాక్షిక సహా వివిధ అంశాలను ఇరువురు నాయకులు కూలంకుషంగా చర్చించారని తెలిపారు. ఆరోగ్యం, ఔషధాలు, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లో రెండు దేశాలు పరస్పరం అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశాయి. దీంతో పాటు భారత్-సింగపూర్ సెమీకండక్టర్,

ఎకోసిస్టమ్ భాగస్వామ్యంపై కూడా అవగాహన ఒప్పందం జరిగింది. బ్రూనై పర్యటన విజయవంతంగా ముగించుకుని నరేంద్ర మోదీ నిన్న సింగపూర్ లోని లాయన్ సిటీకి చేరుకున్నారు. నిన్న సాయంత్రం మన ప్రధానమంత్రి గౌరవార్థం ఆ దేశ ప్రధానమంత్రి వ్యక్తిగత విందు ఇచ్చారు. **NSD**

**DAY HARYANA-NOTIFICATION :** హర్యానా శాసనసభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 12వ తేదీ నామినేషన్ల దాఖలుకు చివరి రోజు. మరుసటి రోజు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఈనెల 16 వరకు నామినేషన్ ఉపసంహరించుకోవచ్చు. 90 స్థానాలు గల హర్యానా శాసనసభకు అక్టోబర్ 5న పోలింగ్ జరుగుతుంది. అక్టోబర్ 8న కౌంటింగ్ జరుగుతుంది. **NSD**

**HARYANA POLL-BJP LIST :** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 67 మంది అభ్యర్థుల పేర్లతో భారతీయ జనతా పార్టీ తొలి జాబితాను విడుదల చేసింది. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ , లద్వా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారు. స్పీకర్ గియాన్ చంద్ గుప్త పంచకూల నుంచి, మాజీమంత్రి అనిల్ వీజ్ అంబాల నుంచి పోటీ చేస్తారు. ఈ జాబితాలో 8 మంది మహిళలకు చోటు దక్కింది. **NSD**

**PREZ – TEACHERS:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో 82 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు నేడు అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని సాయంత్రం 4 గంటల 10 నిమిషాల నుంచి FM గోల్డ్, ఇంద్రప్రస్థా, ఆకాశవాణి ఛానెల్స్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నారు. విద్యారంగంలో విశేషంగా సేవలందించిన ఉపాధ్యాయులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఎంపిక చేసి అవార్డులను ప్రదానం చేస్తున్నారు. 50 వేల నగదు బహుమతితో పాటు వెండి పతకాన్ని బహుకరిస్తారు. మరోవైపు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి భవన్ లోని అమృత్ ఉద్యాన్ సందర్శనకు ఉపాధ్యాయులందరినీ అనుమతిస్తున్నారు. **NSD**

**PM- TEACHERS' DAY :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. యువతకు మార్గదర్శనం చేసే ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుకునే సందర్భమని ప్రధానమంత్రి సామాజిక మధ్యమంలో పేర్కొన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి

రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నివాళులర్పించారు. **NSD**

**J&K 2ND PHASE NOMINATION PAPERS :** జమ్మూ కశ్మీర్ లో జరిగే రెండవ దశలో రియాసీ, రజౌరి, పుంఛ్ జిల్లాల్లోని 11 శాసనసభ స్థానాలకు 22 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వారిలో ఇద్దరు మాజీమంత్రులు, ఆరుగురు మాజీ శాసనసభ్యులు ఉన్నారు. బీజేపీ జమ్మూ కశ్మీర్ అధ్యక్షుడు రవీందర్ రైనా రజౌరీ జిల్లాలోని నౌషార శాసనసభ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. రెండోదశ పోలింగ్ కు నామినేషన్ దాఖలు గడువు ఈరోజు ముగుస్తుంది. బీజేపీ నుంచి మాజీమంత్రులు జుల్ఫ్వకర్ చౌదరి, మూస్తాక్ అహ్మద్ బూకరిలు, బుద్ హాల్, సురంకోటే స్థానాలకు నామినేషన్ దాఖలు చేశారు. మాజీ శాసనసభ్యులు చౌదరి మహ్మద్ అక్రమ్ సురంకోటే స్థానానికి స్వతంత్య్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. పుంఛ్ స్థానానికి ఐజాజ్ అహ్మద్ జాన్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేశారు. జమ్మూ కశ్మీర్ అప్నీ పార్టీ నుంచి ఫుంచ్ స్థానానికి షా మహ్మద్ తంత్రే నామినేషన్ దాఖలు చేశారు. మెందార్ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా ముర్థజా ఖాన్ నామినేషన్ దాఖలు చేయగా, పీడీపీ నుంచి రజౌరీ స్థానానికి మాస్టర్ తస్సదుఖ్ హుస్సేన్ నామినేషన్ వేశారు. అలాగు కాంగ్రెస్ నుంచి ఇదే స్థానానికి ముంతాజ్ ఖాన్ నామినేషన్ దాఖలు చేశారు. **NSD**

**AI SUMMIT**: ప్రపంచ కృత్రిమ మేధో సదస్సు ఈ ఉదయం హైదరాబాద్ లోని HICCలో ప్రారంభం అయింది. ప్రతి ఒక్కరి కోసం AI అన్న ఇతివృత్తంతో రెండురోజులు జరిగే ఈ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , IT శాఖ మంత్రి D శ్రీధర బాబు లాంఛనంగా ప్రారంభించారు. విద్యా , వ్యవసాయం, ఆరోగ్యం, పరిశ్రమల వంటి రంగాలలో ఉత్పాదకతను మెరుగు పరిచే కృతిమ మేథా గురించిన పరిజ్ఞానాలు, వివిధ రంగాలపై AI ప్రభావం వంటి పలు అంశాలను ఈ సందర్భంగా లోతుగా చర్చిస్తున్నారు. గ్లోబల్ సమ్మిట్ లో AI రోడ్ మ్యాప్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ రోడ్ మ్యాప్ లో 25 కార్యక్రమాలను పొందుపరిచారు. అంతకు ముందు రాష్ట్ర IT మంత్రి D శ్రీదరబాబు మాట్లాడుతూ.. కృత్రిమ మేధ ఉపయోగానికి , AI అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడిఉందని చెప్పారు. ప్రజాస్వామ్య పద్ధతులకు కట్టుబడి ఉంటూనే , AI వినియోగంపై కచ్చితమైన నియంత్రణలు అమలు చేయాలని భావిస్తున్నట్లు , సంబంధిత సంస్థలతో కలసి పనిచేస్తున్నట్లు చెప్పారు. నిరంతర ఆర్థికాభివృద్ధికోసం AIని వినియోగిస్తున్నట్లు చెప్పారు. వచ్చే కొద్ది ఏళ్ళలో ఒక ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగాలని కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని AI బేస్డ్ పవర్ గా తీర్చిదిద్దనున్నట్లు , AI సిటీ ఉత్తమ

పరిశోధనా, సృజనాత్మక ప్రోత్సాహకంగా పని చేస్తుంద ని మంత్రి చెప్పారు. AI సిటీలో AI స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. వచ్చే 5 ఏ ళ్లలో కోటి మందికి AI సేవలు అందించనున్నట్లు రాష్ట్ర IT ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ చెప్పారు. **MSL**

**AP FLOOD-CENTRAL TEAM:** ఆంధ్రప్రదేశ్ లో వరద ప్రభావిత జిల్లాల్లో కేంద్ర బృందం పర్యటిస్తోంది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో ఈ బృందం పర్యటిస్తోంది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ విపత్తు నిర్వహణ విభాగం అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ ఈ బృందానికి నేతృత్వం వహిస్తున్నారు. బృందంలో NDMA అడ్వైజర్ కౌన్సిల్ కేపీ సింగ్, కేంద్ర జలసంఘం డైరెక్టర్ సిద్ధర్థా మిత్రా, రమేష్ కుమార్, తదితరులు ఉన్నారు. కేంద్ర బృంద సభ్యులు, బాధితులతో నేరుగా మాట్లాడి వరదల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో 26 జాతీయ విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొంటున్నాయి. ఇప్పటివరకు 319 మందిని కాపాడారు. 12 వేల మందిని సురక్షిత స్థావరాలకు తరలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు ఆహారం, మందులు, ఇతర సహాయం అందిస్తున్నారు. **NSD**

**PARALYMPICS :** పారాలింపిక్స్ గేమ్స్ లో ఈరోజు 8వ రోజు విలువిద్య స్వర్ణ పతక విజేత హర్విందర్ సింగ్ ఈరోజు మిక్స్డ టీమ్ రికర్వ్ ఓపెన్ ఈవెంట్ లో మరో స్వర్ణ పతకం కోసం పోటీ పడుతారు. పారిస్ లో జరుగుతున్న పారాలింపిక్స్ లో భారత పతకాల సంఖ్య 24కు చేరింది. ఇందులో 5 స్వర్ణం, 9 రజతం, 10 కాంస్య పతకాలు ఉన్నాయి. దేశం కోసం అధికంగా పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. **NSD**

**CENTRE - DOCTOR SECURITY :** అన్ని వైద్య సంస్థలలో వైద్యులు , ఆరోగ్య కార్యకర్తల కోసం తీసుకున్న భద్రతా చర్యలపై నివేదికను ఈనెల 10వ తేదీలోపు అందించాలని కేంద్రం - అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర - ముఖ్య కార్యదర్శులు, డిజిపిలకు లేఖ రాశారు. ప్రతి ప్రాంతం, జిల్లాల్లో అధిక సంఖ్యలో రోగులు వచ్చే ఆసుపత్రులను గుర్తించాలని, భద్రతా చర్యల మెరుగుదల కోసం వాటిని అధిక ప్రాధాన్యమున్న సంస్థలుగా పరిగణించాలని ఆ లేఖలో కోరారు. భద్రతా చర్యలను అంచనా వేయడానికి , మెరుగుపరచడానికి స్థానిక ఆరోగ్య , పోలీసు అధికారులతో సంప్రదించి భద్రతా తనిఖీలను నిర్వహించాలని సూచించారు. **NSD**

**DAY PM- TALKS SINGAPORE :** Prime Minister Narendra Modi, who is on a two day visit to Singapore, held delegation level talks with his Singaporean counterpart, Lawrence Wong today. During the meeting, both the leaders reviewed the progress of the India-Singapore Strategic Partnership and exchange views on regional and global issues of mutual interest. In his remarks, Prime Minister Modi said that Singapore is not only a partner country but also an inspitation for the every developing nation. Mr Modi said, the government of India wants to make many Singapore in India and it is matter of delight that both sides are making efforts together in this direction. He added that the Ministerial Roundtable which has been established between the two countries, is path breaking mechanism. Prime Minister Modi said that this initiative has proved its identity in the cooperation in fields like skilling, digitalization, mobility, advanced manufacturing, semiconductor, healtcare and cyber secuirty. In a social media post, External Affairs Ministry's spokesperson Randhir Jaiswal said that both the Prime Ministers held a productive meeting in Singapore today. The two sides agreed to elevate the India - Singapore ties to Comprehensive Strategic Partnership. They extensively reviewed various facets of the bilateral relationship covering areas of Advanced Manufacturing, Connectivity, Digitalization, Healthcare and Medicine, Skills Development and Sustainability. Memorandum of Understandings, MoUs were also exchanged between the two countries for cooperation in the field of health and medicines, skill development and on India- Singapore Semiconductor Ecosystem Partnership. Earlier, Prime Minister Modi was accorded ceremonial welcome on his arrival at Parliament House of Singapore. Mr. Modi reached Singapore, the Lion City, yesterday after concluding his successful visit to Brunei. The Singaporean Prime Minister hosted him for a private dinner last evening. In a social media post, Mr. Modi mentioned that he had an excellent discussion on a wide range of issues with Mr. Wong and added that India cherishes its friendship with Singapore.

**DAY HARYANA-NOTIFICATION :** Election Commission today issued notification for Haryana Assembly elections. With the issuance of notification, the process of filing of nomination has begun. The last date of filing the nomination is 12th of this month while the scrutiny of nomination papers will be taken up the next day. The last date of withdrawal of candidature is 16th of September. The polling for the 90 member Haryana Assembly will be held on 5th of October and the counting of votes will take place on 8th of October.

**J&K:2ND PHASE NOMINATION PAPERS :** In Jammu and Kashmir, two former Ministers and six legislators were among 22 candidates who filed their nomination papers for second phase of Assembly elections in 11 seats of Reasi, Rajouri and Poonch districts in the Jammu division. Akashvani Jammu Correspondent reports that today is last date for joining the electoral fray for second phase and BJP UT chief Ravinder Raina will file papers from Nowshera Assembly seat in Rajouri district among others. Two former Ministers-Zulfkar Choudhary from Budhal and Mushtaq Ahmed Bukhari from Surankote seats filed their nomination papers as BJP candidates. Ex legislators who joined the fray include Choudhary Mohammad Akram as Independent candidate from Surankote, Aijaz Ahmed Jan of National Conference from Poonch, Shah Mohammad Tantray of J&K Apni Party from Poonch, Murtaza Khan of BJP from Mendhar, Mumtaz Khan of Congress from Reasi and Master Tassaduq Hussain of PDP from Rajouri Assembly seats. Thakur Yasuvardhan Singh son of former MLA Rashpal Singh joined the electoral battle from Sunderbani-Kalakote constituency as the NC candidate. Master Tassaduq Hussain, former MLC, entered into the poll race from Rajouri Assembly seat as the PDP nominee. Independent candidate Mian Mohammad Mehfooz also joined the electoral battle from the same seat. As per Congress-NC alliance, Reasi and Katra seats will be contested by the Congress and Gulabgarh by the National Conference. Diksha Guleria, great grand-daughter of prominent Dogra warrior General Zorawar Singh also filed nominations from Reasi seat as an Independent candidate.

**PM- TEACHERS' DAY :** Prime Minister Narendra Modi has extended his best wishes on the occasion of Teachers' Day. In a social media post, Mr Modi said, it is an occasion to express gratitude to all teachers who shape young minds. He also paid tributes to former President of India, Dr Sarvepalli Radhakrishnan on his birth anniversary, which is commemorated as Teachers' Day.

**PARALYMPICS :** Today, on the 8th day of the Paralympic games, Team India will look to end Para Archery campaign on a high. While Gold medallist Harvinder Singh will be in action in Mixed Team Recurve Open event, chasing his second medal of the Paris Paralympics. Prime Minister Narendra Modi has congratulated all the medal winners at Paris Paralympics for winning the highest number of medals in a single edition of

Paralympics. With the four medals in the day, India's tally has risen to 24 including five gold, nine silver and ten bronze. India have moved up to 13th place in the standings.

**PREZ – TEACHERS :** President Droupadi Murmu will confer National Teachers Award 2024 to 82 teachers in a ceremony at Vigyan Bhawan in New Delhi today. Akashvani, Delhi will broadcast this function live on its FM Gold , Indraprastha and Akashvani Live News 24x7 Channels from 04.10 PM onwards today. This programme will also be Live-streamed on Akashvani AIR, the Youtube Channel of Akashvani. Every year, the country celebrates 5th September, the birth anniversary of Dr. Sarvepalli Radhakrishnan, as National Teachers' Day. Union Education Ministry said, the purpose of the National Teachers' Awards is to celebrate the unique contribution of some of the finest teachers in the country and to honour those teachers who have not only improved the quality of school education but also enriched the lives of their students. The Department of School Education and Literacy has selected 50 teachers for this year's National Teachers' Awards. They have been selected through a rigorous transparent and online three stages - District, State and National level selection process. The 50 selected teachers are from 28 States, three Union Territories and six Organizations. In addition, 16 teachers from the Department of Higher Education and 16 teachers from the Ministry of Skill Development and Entrepreneurship will also be awarded. Each award carries a certificate of merit, a cash award of 50 thousand rupees and a silver medal. Amrit Udyan will be exclusively open for all teachers today on the occasion of Teachers' Day.

**HARYANA POLL-BJP LIST :** Bharatiya Janata Party has released its first list of candidates for the Haryana assembly elections, which includes 67 names. According to the list released last evening, Chief Minister Nayab Singh Saini will contest from the Ladwa seat, Speaker Gian Chand Gupta from Panchkula, and former Minister Anil Vij from the Ambala Cantt seat. The party has nominated eight women candidates in this list.

**AP FLOOD-CENTRAL TEAM :** A central inter-ministerial team will visit the flood-affected districts of Krishna, NTR, Guntur, and other areas in Andhra Pradesh today**.** Led by Sanjeev Kumar Jindal, Additional Secretary for Disaster Management in the Union Home Ministry, the team will inspect the damage caused by the floods and speak directly with the victims. National Disaster Management Agency, NDMA Adviser Colonel K.P.Singh, Central Water Commission,CWC Director Siddharth Mitra, CWC Hyderabad official Ramesh Kumar, National Dam Safety Authority (NDSA) Southern Zone Chennai Director R.Giridhar, and NDRF 10th Battalion Commandant VVN Prasanna will visit the flood affected areas today**.** In Andhra Pradesh, a total of 26 National Disaster Response Force, NDRF teams have been deployed to assist in the flood-affected areas. These teams are actively engaged in rescue and relief operations in coordination with central and state agencies. So far, the NDRF has rescued 319 people and evacuated approximately 12,000 individuals. Relief supplies and medical assistance are being provided to those in need in the flood-hit regions.

**CENTRE - DOCTOR SECURITY :** The Centre has asked all states and Union Territories to provide an action taken report on safety and security measures for doctors and healthcare workers in all medical institutions before September 10th. Union Health Secretary Apurva Chandra has written a letter to all Chief Secretaries and Directors General of Police in this regard. Each territory and district has been asked to identify hospitals with high footfall and consider them as high-priority establishments for security improvements. They have been instructed to conduct security audits in consultation with local health and police authorities to assess and improve security measures. States have also been urged to ensure the installation and proper functioning of CCTV cameras, particularly in high-risk areas. They have also been asked for robust background checks for all outsourced personnel and contractual workers employed in the hospitals.